
సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం। 11। మే। 2024



ఘనంగా క్షీరాభిషేకం

విశాఖ: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మికి శుక్రవారం క్షీరాభిషేక సేవ ఘనంగా నిర్వహించారు.



తిరు కల్యాణోత్సవానికి శ్రీకారం

విశాఖ : అల్లిపురం బల్లిగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణానికి శుక్రవారం రాట మహోత్సవంతో శ్రీకారం చుట్టారు.



ముగిసిన స్పోర్ట్స్ ఫెస్టివల్

విశాఖ : ఈకోర్స్ వాల్తేర్‌లోని అంతర్ డివిజన్ల స్పోర్ట్స్ ఫెస్టివల్ శుక్రవారంతో ముగిసింది. నెల రోజులపాటు ఈ పోటీలు నిర్వహించారు.

న్యూస్‌రీల్

బీసీల సంక్షేమానికి జగనన్న అధిక ప్రాధాన్యం



- తూట్లు పొడిచిన చంద్రబాబు
- బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గెడ్డం నర్సింగరావు

అరకులోయ రూరల్: బీసీల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యమిచ్చారని బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గెడ్డం నర్సింగరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు బీసీల సంక్షేమనికి తూట్లు పొడిచారని విమర్శించారు. ఆతరువాత అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బీసీల ఉన్నతికి ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రజానాయకుడు అంటే జగనన్నలా ఉండాలని, చంద్రబాబు బీసీల ద్రోహి అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. జగనన్న ప్రభుత్వంలో బీసీలోకం ప్రత్యేకంగా రూ.3,706 కోట్లు ఖర్చు చేశారన్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించారన్నారు. నేత కార్మికుల్లో అర్హులకు పింఛను మంజూరు చేశారన్నారు. చేనేత నేస్తం పథకంలో కార్మికుడికి రూ.24 వేల చొప్పున ఐదేళ్ల పాటు ఆర్థికసాయం అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. బీసీలంతా జగనన్నకే మద్దతు ఇస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి బీసీలు జగనన్న సైనికుల్లా పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

19 నుంచి పాడేరు మోదకొండమ్మ ఉత్సవాలు



ఉత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు

పోస్టర్ ఆవిష్కరణ

సాక్షి,పాడేరు: ఈనెల 19 నుంచి 21 వరకు పాడేరులో జరిగే మోదకొండమ్మతల్లి ఉత్సవాలకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను పాడేరు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్భ నర్సింగరావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొట్టగుల్లి రామారావు, తమర్భ ప్రసాద్‌నాయుడు, వెంకటరమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు. పోస్టర్ల ఏర్పాటుకు స్థానిక పద్మావతి జ్యూయలర్స్ అధినేత నవర పద్మావతి ఆర్థికసాయం అందించారు.

బాంబ్ స్క్వాడ్ తనిఖీలు



తనిఖీ చేస్తున్న పోలీసు బలగాలు

వై.రామవరం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. వై.రామవరం, అడ్డతీగల ప్రధాన రహదారిలో ఎస్‌ఐ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్లు, వంతెనలను బాంబు స్క్వాడ్‌లు తనిఖీ చేశాయి. సీఆర్‌పీఎఫ్ డి42 బెటాలియన్ అసిస్టెంటు కమాండెంటు ఎంఎల్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదలకు మేలు



సంతారిలో ప్రచారం చేస్తున్న అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం

హుకుంపేట: జగనన్నతోనే పేదలకు మేలు జరుగుతుందని, ఆయనను మళ్లీ సీఎంను చేయాల్సిన అవసరం ఉందని అరకు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రేగం మత్స్యలింగం అన్నారు. శుక్రవారం మండలంలోని సంతారి, మెరకచింత, బొడ్డాపుట్టు, ఉప్ప పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అరకు అసెంబ్లీ అభ్యర్థిగా తనతోపాటు అరకు ఎంపీ అభ్యర్థి గుమ్మా తనూజారాణిని గెలిపించాలని ఆయన కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ ఇన్‌చార్జి రామకృష్ణ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చిన్నబ్బి పాల్గొన్నారు.

సొంత భూమి కల సాకారం



హుకుంపేట మండలం మారుమూల నిమ్మలగొంది గ్రామానికి చెందిన ఈయన పేరు పాంగి విష్ణు. తండ్రి మోస్యా 20 ఏళ్ల నుంచి గ్రామ సమీపంలోని రెండు ఎకరాల అటవీ భూమిలో చిరుధాన్యాలు పండించేవాడు. పాడేరు ఐటీడీఏ అందించిన సహకారంతో అదే భూమిలో పదేళ్ల క్రితం కాఫీ మొక్కలు నాటాడు. చెట్ల నీడన మిరియాల పాదులను నాటాడు. గత ఐదేళ్ల నుంచి కాఫీ తోటపై ఏడాదికి రూ.1.50 లక్షల వరకు ఆదాయం వస్తోంది. టీడీపీ ప్రభుత్వంలో పట్టాకోసం మోస్యా దరఖాస్తు చేశాడు. పట్టా ఇవ్వలేదు సరికదా అటవీశాఖ నుంచి ఇబ్బందులు ఎదురయ్యేవి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆయన కుమారుడైన విష్ణు పేరిట అటవీహక్కు పత్రాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. మాలాంటి ఎంతోమంది హక్కు పట్టాలిచ్చి సీఎం జగన్‌మోహన్ రెడ్డి సొంతభూమి కలను నిజం చేశారని విష్ణు ఎంతో సంతోషంతో చెప్పాడు.

2.80 లక్షల ఎకరాలకు..

అడవి బిడ్డలే హక్కుదారులు

ఆదివాసీలు, గిరిజనులకు అడవి అమ్మలాంటిది. వారిని కంటికి రెప్పలా కాపాడేది అడవే. వారి బతుకుదెరువు మొత్తం అడవిపైనే ఆధారపడి ఉంది. అటవీ వనరులను వాడుకుంటూ, పోడు భూములను దున్నుకుంటూ బతికేవారే ఎక్కువ. వీరి హక్కులను కాపాడేందుకు ప్రవేశపెట్టిన అటవీ హక్కుల చట్టాన్ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసింది. జిల్లాలో 2.80 లక్షల ఎకరాలకు హక్కు పత్రాలు పంపిణీ చేసి 1.42 లక్షల కుటుంబాల్లో వెలుగులు నింపింది. సొంతభూమి కల నెరవేర్చి గిరిజనులకు శాశ్వత ప్రయోజనం చేకూర్చింది.

- పకడ్బందీగా అటవీహక్కు చట్టం అమలు
- ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు మంజూరు
- లక్షల ఎకరాలకు హక్కులు కల్పించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- 1.42 లక్షల ఆదివాసీ, గిరిజన కుటుంబాల్లో వెలుగులు నింపిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి,పాడేరు: అటవీ ప్రాంతాల్లో పోడు వ్యవసాయం చేసుకుని పూర్వం నుంచి జీవనం సాగించే గిరిజనులకు ఆయా భూములపై గతంలో హక్కులు ఉండేవి కావు. అయితే అటవీ హక్కు చట్టం అమల్లోకి వచ్చిన తరువాత తరువాత గిరిజనులకు ఎంతో మేలు జరిగింది.

మహానేత వైఎస్ హయాంలో..

మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అటవీ భూముల హక్కుల చట్టం సమర్థవంతంగా అమలు జరిగింది. ఆయన అప్పటిలో తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న రంపచోడవరం, విశాఖపట్నం జిల్లాలో ఉండే పాడేరు, అరకు నియోజకవర్గాల పరిధిలో 1.10 లక్షల ఎకరాలకు హక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఆయన మరణాంతరం అటవీ హక్కు చట్టం అమలుపై పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారు.

పట్టించుకోని చంద్రబాబు

రాష్ట్ర విభజన తరువాత ఏపీలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కూడా అటవీ హక్కుల చట్టాన్ని కనీసం పట్టించుకోలేదు. గిరిజనులంతా

ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాల జారీలో రికార్డ్

మహానేత డాక్టర్ వైఎస్సార్ ఆశయాల్లో ప్రధానమైన అటవీ భూముల హక్కుల చట్టాన్ని సమర్థవంతంగా అమలుజేసి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రికార్డు సృష్టించారు. తన ఐదేళ్ల పాలనలో జిల్లాలోని రంపచోడవరం, పాడేరు, అరకులోయ నియోజకవర్గాల పరిధిలో 1.42 వేల ఆదివాసీ కుటుంబాలకు వారి సాగులో ఉన్న 2.80 లక్షల ఎకరాల అటవీభూమిని పంపిణీ చేశారు. వాటిపై సర్వహక్కులు కల్పిస్తూ ఆర్‌వోఎఫ్‌ఆర్ హక్కు పత్రాలను అందజేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న ఆదివాసీలకు కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో న్యాయం జరిగింది. రాజకీయాలు, కుల మతాలకు అతీతంగా అర్హులైన ఆదివాసీలందరికీ అటవీ భూములు పంపిణీ చేయడంతో వారంతా సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



చెరుకుంపాకలులో మూడు ఎకరాల కాఫీ తోటకు హక్కు పత్రం పొందిన కొర్రా కృష్ణ



పెదబయలు మండలం జముదాల ప్రాంతంలో హక్కు పత్రాలు నోచుకున్న కొండపోడు భూములు

తమ సాగులో ఉన్న పోడు భూములు, కాఫీతోటలు, టేకు, ఇతర కలపజాతుల భూములకు పట్టాలు కోరుతూ దరఖాస్తు చేశారు. అయితే ఆయన ఐదేళ్ల పాలనలో ఒక్క ఎకరం కూడా చంద్రబాబు పంపిణీ చేయలేదు సరికదా దరఖాస్తులను మూలన పడేశారు. గిరిజనులంతా తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ పట్టాల కోసం కాళ్లరిగేలా తిరిగినా ఫలితం లేకపోయింది.

కాఫీ, మిరియాల సాగు

అటవీ భూములపై సర్వహక్కులు రావడంతో ఆయా భూముల్లో వ్యవసాయాభివృద్ధి జోరందుకుంది. ఈ మొత్తం భూమిలో సుమారు 50 వేల ఎకరాల కాఫీతోటలకు కూడా హక్కులు ఏర్పడ్డాయి.పోడువ్యవసాయానికి స్వస్తి పలికి అటవీ భూముల్లో కాఫీతోటలు, అంతరపంటగా మిరియాల పాదులను వేసుకున్నారు.

6 నెలల్లో హక్కు పట్టా పొందా



సాగులో ఉన్న 3.20 ఎకరాల అటవీ భూమికి పట్టాలు మంజూరు చేయాలని టీడీపీ పాలనలో తహసీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ప్రయోజనం లేకపోయింది. కనీసం దరఖాస్తును కూడా పరిశీలించలేదు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే హక్కు పట్టా మంజూరు చేసి ఆదుకున్నారు.

– ఐసరం మత్స్యకొండబాబు,
సాలభం, జి.మాడుగుల మండలం

పట్టా ఇచ్చి న్యాయం చేశారు



అటవీ భూమిలో గత 15 ఏళ్ల నుంచి కాఫీ సాగు చేస్తున్నాం. భూమికి పట్టా లేకపోవడంతో భూమిని ఖాళీ చేయాలని అటవీశాఖ అధికారులు బెదిరించేవారు. సాగులోఉన్న భూమికి పట్టాలివ్వాలని గతంలో దరఖాస్తు చేసుకున్నా ఎవరు పట్టించుకోలేదు. సాగులో ఉన్న మూడు ఎకరాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పట్టా ఇచ్చి న్యాయం చేశారు.

– పాంగి సిలో,
ఆదివాసీ, తీగలవలస, హుకుంపేట మండలం

జగనన్న పాలనకు ఆకర్షితులై చేరికలు

- ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర
- టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర

ముంచంగిపుట్టు: టీడీపీ తీరుకు విసిగిపోయిన ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని అరకు వైఎస్సార్‌సీపీ పరిశీలకురాలు ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండలంలోని మాకవారం పంచాయతీ మేభ గ్రామంలో శుక్రవారం టీడీపీకి చెందిన 27 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వీరికి పార్టీ కండువాలను ఆమె వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలు,పరిపాలన నచ్చి వైఎస్సార్‌సీపీలోకి చేరిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని అన్నారు.రాష్ట్ర ప్రజలకు మంచి చేసే నాయకుడికి మనం అందరం మళ్లీ ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అరకు ఎంపీగా తనూజారాణి, ఎమ్మెల్యేగా మత్స్యలింగంను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భాగ్యవతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పద్మారావు, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ జగబంధు, జేసీఎస్ మండల కన్వీనర్ కొండలరావు, సర్పంచులు గంగాధర్, నీలకంఠం, ఎంపీటీసీలు కమల,సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అక్షయ తృతీయ వేడుకలు

సబ్బవరం: ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం దేవీపురంలోని సహస్రాక్షి రాజరాజేశ్వరీదేవి క్షేత్రంలో అక్షయ తృతీయ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు శ్రీమహలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు. యంత్ర మహామేరు ప్రాంగణం ఈశాన్య దిక్కులో కొలువైన మహాలక్ష్మి అమ్మవారికి శ్రీసూక్త విధానంలో షోడశోపచార పూజ చేసి పంచామృతాభిషేకాలు నిర్వహించారు.అమ్మవారి ఉత్సవ మూర్తికి భక్తులు క్షీరాభిషేకం చేశారు.

మావోయిస్టుల సమాచారమిస్తే రివార్డు

చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివకిషోర్

చింతపల్లి రూరల్: ఆంధ్ర,ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో సంచరిస్తున్న మావోయిస్టు యాక్షన్ టీం సభ్యుల సమాచారం తెలిసిన వారు పోలీసులకు తెలపాలని చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివకిశోర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారం తెలిపిన వారికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల రివార్డుగా అందజేస్తామన్నారు. సమాచారం వివరాలు తెలిసిన వారు ఎస్పీ 9440796002, చింతపల్లి ఏఎస్పీ 9440796111, పాడేరు ఏఎస్పీ 9440904232, రంపచోడవరం ఏఎస్పీ 9440796517 నంబర్లకు ఫోన్‌చేసి తెలియజేయాలన్నారు. తెలిపిన వారి వివరాలకు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

మావోయిస్టు నేతలతో పోస్టర్లు

గూడెంకొత్తవీధి: మావోయిస్టుల యాక్షన్ టీం సభ్యుల సమాచారం లేదా పట్టి ఇచ్చిన వారికి నగదు బహుమతి ఇస్తామని స్థానిక సీఐ అప్పలనాయుడు, అశోక్‌కుమార్ తెలిపారు. వారి ఆధ్వర్యంలో శుక్రవారం అనేక చోట్ల మావోయిస్టుల యాక్షన్ టీం సభ్యుల ఫొటోలతో పోస్టర్లను అంటించారు. మొత్తం 13 మంది ఫొటోలను పేర్లతో వారు పేర్కొన్నారు. కేంద్ర కమిటీ సభ్యులు గాజర్ల రవి అలియాస్ ఉదయ్, అలియాస్ గణేశ్ పేరిట రూ.25 లక్షల రివార్డు ఉందన్నారు. ప్రత్యేక జోనల్ కమిటీ సభ్యునిగా ఉన్న చెల్లూరి నారాయణరావు అలియస్ సురేష్ పేరిట రూ.20 లక్షలు, వెంకట రవి లక్ష్మి చైతన్య అలియాస్ అరుణ పేరిట రూ.20 లక్షలు, కాకూరి పండన్న అలియాస్ జగన్ పేరిట రూ.లక్ష రివార్డు ఉందన్నారు. వీరి సమాచారం తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచడమే కాకుండా రివార్డు అందజేస్తామని తెలిపారు.



మావోయిస్టుల ఫొటోలతో పోస్టర్

ఎన్నికల సిబ్బందికి ప్రత్యేక బస్సు సర్వీసులు

జిల్లా ఎన్నికల అధికారి విజయసునీత

సాక్షి,పాడేరు: సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరయ్యే జిల్లాలోని ఉద్యోగులకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.విజయసునీత శుక్రవారం తెలిపారు. అరకులోయ, పాడేరు నుంచి చింతూరు, రంపచోడవరం, అలాగే చింతూరు, రంపచోడవరం నుంచి పాడేరు,అరకులోయ వరకు శనివారం నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు అందుబాటులో ఉంటాయన్నారు. పాడేరు నుంచి చింతూరు, రంపచోడవరం ప్రాంతాలకు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రతి 15 నిమిషాలకు బస్సు సర్వీసు ఉంటుందన్నారు. అరకులోయ నుంచి రంపచోడవరానికి ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం 12గంటలకు బస్సు సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. చింతూరు నుంచి పాడేరు, అరకులోయకు ఉదయం 10, 10.30, 11గంటలకు, రంపచోడవరం నుంచి పాడేరు, అరకులోయ ప్రాంతాలకు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు నడుస్తుందన్నారు. వీటితోపాటు మరిన్ని బస్సులను కూడా రిజర్వ్‌లో ఉంచుతున్నామని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులంతా ఈబస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.మరిన్ని వివరాలకు ఆర్టీసీ సూపరింటెండెంట్, సిస్టం సూపర్‌వైజర్లను 7382914003,7382916863 నంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు.



గిరిజన ఉద్యోగుల భవన్ ఎదురుగా ఏర్పాటు చేసిన టెంట్లు

అరకులోయ రూరల్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు ఊపందుకున్నాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అరకు అసెంబ్లీ ఆర్వో అభిషేక్ పర్యవేక్షణలో ఎన్నికల సిబ్బంది సౌకర్యార్థం టెంట్లు ఏర్పాటుచేశారు. ఈవీఎంల పంపిణీకి ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటుచేస్తున్నారు. తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పిస్తున్నారు.

స్వామివారికి వెండి ఆభరణాలు

అడ్డతీగల: స్థానిక పవనగిరి క్షేత్రంలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రేశ్వరస్వామి వారికి వెండి ఆభరణాలను ఆలయ ధర్మకర్త గొలగమూడి వెంకటరమణ శుక్రవారం బహూకరించారు. వీటిలో మీసకట్టు, కళ్లు, కనుబొమ్మలు, నుదుట బొట్టు ఉన్నాయని క్షేత్రం వ్యవస్థాపకుడు తణుకు వెంకటరామయ్య తెలిపారు.



దాత బహూకరించిన వెండి ఆభరణాలు

జోరువానలో హోరెత్తిన ప్రచారం





జోరువానలో తడుస్తూ రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ, అసెంబ్లీ అభ్యర్థులు తనూజారాణి, మత్స్యరాస విశ్వేశ్వరరాజు, తరలివచ్చిన పార్టీ శ్రేణులు

- పాడేరులో వైఎస్సార్‌సీపీ రోడ్‌షోకు విశేష స్పందన
- వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, పార్టీ శ్రేణులు
- ప్రజల మద్దతు కోరిన అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు అసెంబ్లీ అభ్యర్థి విశ్వేశ్వరరాజు

పాడేరు : ఎన్నికల ప్రచారంలో భాగంగా పాడేరు పట్టణంలో వైఎస్సార్‌సీపీ నిర్వహించిన రోడ్ షో హోరెత్తింది. అరకు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గుమ్మా తనుజారాణి, పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు మద్దతుగా భారీగా పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చారు. పట్టణంలోని వీఆర్ కల్యాణ మండపం నుంచి ప్రారంభమైన రోడ్ షో, సుండ్రుపుట్టు సాయిబాబా గుడి, మెయిన్ బజార్, పాత బస్టాండ్, సినిమాహాల్ సెంటర్, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా తలార్‌సింగి పెట్రోల్ బంకు వరకు జోరువానలో సాగింది. దారిపొడవునా జై జగన్, జైజై జగన్ నినాదాలు మిన్నంటాయి. తీన్‌మార్ బ్యాండ్‌తో సందడి చేశారు.ఎంపీ అభ్యర్థి డాక్టర్ గుమ్మా తనుజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, పాడేరు ఎంపీపీ సొనారి రత్నాలమ్మ, చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూషాదేవి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు మత్స్యరాస వెంకటలక్ష్మి, జెడ్పీటీసీలు కిముడు గాయత్రీదేవి, వారా నూకరాజు, బాలయ్యపడాల్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ్లన్నదొర, ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కూడా సురేష్‌కుమార్, ఎస్టీ సెల్ జోనల్ ఇంచార్జి కిముడు విశ్వ, పార్టీ సీనియర్ నాయకురాలు కురుసా పార్వతమ్మ, మాజీ ఎంపీపీ ఎస్వీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ కార్యకర్తలను ఆహ్వానిస్తున్న విశ్వేశ్వరరాజు

టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరిక

సాక్షి,పాడేరు: పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న కొద్దీ పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తామంటూ జీకేవీధి మండలం చాపరాతిపాలెం గ్రామానికి చెందిన 15 మంది టీడీపీ కార్యకర్తలు పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు సమక్షంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. గడుతూరి జైరామ్.జే.రమణమూర్తి, వి.గణపతి, జి.రామారావు, వెంకటేశ్వర్లు, లకే చంటిబాబు, గోపాలరావు, గిరి ప్రసాద్, రాజు, మోహన్ తదితరులకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

భారీ వర్షం.. స్తంభించిన జనజీవనం

కూలిన చెట్లు.. విద్యుత్ సరఫరాకు అంతరాయం

సాక్షి,పాడేరు: ఏజెన్సీలో వర్షాలు కొనసాగుతున్నాయి.శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి భారీ వర్షం కురవడంతో జనజీవనం స్తంభించింది. పాడేరులో వారపుసంతకు ఆటంకం ఏర్పడింది. గిరిజనులు, వ్యాపారులు వర్షం కారణంగా ఇబ్బందులు పడ్డారు.

అరకులోయ రూరల్: మండలంలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పెనుగాలులకు రవ్వలగుడ, మాడగడ, గ్రీన్‌వ్యాలి జంక్షన్లలో పలు చోట్ల చెట్లు విరిగి పడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్‌శాఖ సిబ్బంది వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టి సరఫరాను పునరుద్ధరించారు.



చుట్టుమెట్ట గ్రామ సమీపంలో రోడ్డుపై విరిగిపడిన పడిన చెట్టు

పెదబయలు: మండలంలోని అరడకోట పంచాయతీ చుట్టుమెట్ట గ్రామ సమీపంలో శుక్రవారం ఈదురుగాలులకు ప్రధాన రోడ్డుపై చెట్టు విరిగిపడింది. పాడేరు నుంచి వచ్చే వాహనాలు,పెదబయలు నుంచి పాడేరు వెళ్లే వాహనాలు సుమారు గంటసేపు నిలిచిపోయాయి. పోలీసులు చెట్టు కొమ్మలను తొలగించి ట్రాఫిక్ పునరుద్ధరించారు. సుమారు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.



పాడేరులో కురుస్తున్న వర్షం

హ్యాట్రిక్ విజయం ఖాయం

- జగన్ పాలనలో గిరిజనుల జీవితాల్లో వెలుగులు
- ఆయన వెంటే గిరిజనం
- రంపచోడవరం అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి



సాక్షి ఇంటర్వ్యూ

రంపచోడవరం: రంపచోడవరం నియోజకవర్గంలో వరుసగా రెండు సార్లు వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగువేసింది. ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించడానికి సిద్ధంగా ఉంది, ఎంత మంది ఏకమైనా, ఎన్ని పార్టీలు కలిసి వచ్చినావిజయాన్ని ఆప లేవని రంపచోడవరం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నాగుపల్లి ధనలక్ష్మి స్పష్టం చేశారు. మన్యంలో ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సీఎం జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు తనను తప్పక గెలిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం సిటింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఆమె శుక్రవారం 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

సాక్షి : మీ రాజకీయ ప్రస్థానం

ధనలక్ష్మి : నేను ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేశా. ఎమ్మెల్సీ అనంతబాబు ప్రోద్బలంతో 2018 నుంచి రాజకీయల్లోకి ప్రవేశించాను. 2019లో జగనన్న సారథ్యంలో ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచాను. సీఎం జగనన్న ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం తదితర కార్యక్రమాలతో గత ఐదేళ్లుగా ప్రజలతో మమేకమయ్యా. జగనన్న ఆశీస్సులతో ముందుకు అడుగులువేస్తూ.. గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తా.

వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పనులు

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నియోజకవర్గంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ. 1500 కోట్లు ఖర్చు చేశాం. నియోజకవర్గ వ్యాప్తంగా 11,300 కొత్త పింఛన్లతో కలిపి 49,175 మందికి పింఛన్ల అందిస్తున్నాం. అటవీ హక్కుల చట్టం ద్వారా 18,331 మందికి 46,820 ఎకరాల పోడు భూములకు పట్టాలు అందజేశాం. రంపచోడవరంలో రూ.50కోట్లతో మల్టీ పర్పస్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణపనులు శరవేగంగా జరుగుతున్నాయి. మారేడుమిల్లి–గుర్తేడు, కొత్తపల్లి–గంగవరం, మారేడుమిల్లి మండలంలో అటవీ ప్రాంతాల్లోనూ కోట్లాది రూపాయలతో రహదారుల నిర్మాణం జరిగింది. నాడు–నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేశాం. నియోజకవర్గంలో 99 శాతం మాతా, శిశు మరణాలను అరికట్టాం.

నా విజయావకాశాలు

జగనన్నను సింగిల్‌గా ఎదుర్కొనలేకనే పార్టీలన్నీ కలిసి వచ్చాయి. గత ఎన్నికల్లో జగనన్న ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారు. నియోజకవర్గంలో ఎవరూ ఊహించని ప్రజా సంక్షేమం, అభివృద్ధి జరగడంతో ధైర్యంతో ఓట్లు అడిగే పరిస్థితి ఉంది. గడిచిన ఐదేళ్ల నియోజకవర్గంలో నిరంతరం ప్రజలతో మమేకమై ఉన్నాను. గడప గడపకు తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించాను. టీడీపీ అమలు సాధ్యం కాని హామీలను ప్రజలు నమ్మె పరిస్థితులో లేరు. 2014, 2019 ఎన్నికల్లో భారీ మెజార్టీతో వైఎస్సార్‌సీపీ గెలిచింది..ఈ సారి వైఎస్సార్ సీపీ హ్యాట్రిక్ ఖాయం.

భవిష్యత్ లక్ష్యాలు

నిరంతరం ప్రజలతో మమేకమై ఉన్నా. గ్రామాలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు మెరుగైన వైద్యం, గిరిజనులకు గృహాలు కల్పించి, వారి అభివృద్ధికి పాటుపడతా. గిరిజన సంక్షేమ పాఠశాలల ఏర్పాటుకు కృషి చేస్తా.

రంపచోడవరంలో పాలిటెక్నిక్ కాలేజీ, స్టేడియం నిర్మాణం. సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తా. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై మరింతగా దృష్టి సారిస్తా.

పర్యాటక హబ్‌గా మారుస్తా

- సంక్షేమం, అభివృద్ధి చూసే ఓటు వేసేందుకు సిద్ధంగా గిరిజనులు
- ప్రతి కుటుంబానికి మంచి జరిగిందనేది అడవిబిడ్డల నమ్మకం
- అరకు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రేగం మత్స్యలింగం



సాక్షి ఇంటర్వ్యూ

అనంతగిరి: ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపలేరని అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం స్పష్టం చేశారు. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో అరకు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమ పథకాలు తనను తప్పక గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న అరకు అసెంబ్లీకి పోటీ చేస్తున్న ఆయన శుక్రవారం 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

సాక్షి : మీ రాజకీయ ప్రస్థానం

మత్స్యలింగం : నేను 1986 ఉపాధ్యాయ వృత్తిలో చేరి, 1990లో రాజీనామ చేసి అనంతరం 1994 వరకు నేవీలో గుమస్తా పనిచేశా. అనంతరం ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి, ఉపాధ్యాయ వృత్తిలో మళ్లీ చేరా. ప్రత్యక్ష రాజకీయాలకు ఆకర్షితుడునై ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి 2018లోని వైఎస్సార్‌సీపీలో చేరా. 2019లో పార్టీ గెలుపునకు కీలకపాత్ర పోషించాను. స్థానిక సంస్థల ఎన్నికల్లో హుకుంపేట మండలం జెడ్పీటీసీగా ఎన్నికై ప్రజా సమస్యలను నా వంతు పరిష్కరించా. జగనన్న ఆశీస్సులతో ముందుకు అడుగువేస్తూ.. గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తాను.

వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పనులు

అరకు నియోజకవర్గం పరిధిలోని అనంతగిరి, డుంబ్రిగుడ, అరకువేలి, హుకుంపేట, ముంచంగిపుట్టు, పెదబయలు ఆరు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత గిరిజన గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కృషి చేసింది. దశాబ్దాల నాటి సమస్యలు పరిష్కారమయ్యాయి. గిరిజనుల తలరాతలు మార్చి, వారి ఆర్థికాభివృద్ధికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేసింది. బూసిపుట్టుకు రూ.13కోట్లతో రోడ్డు, సారవాని పాలెంలో గోస్తనీ నదిపై రూ.2కోట్లతో వంతెన నిర్మాణం. గుల్లెలు–కొండ్రుం వరకు అటవీ మార్గంలో రూ.16కోట్ల రోడ్డు నిర్మాణం, రూ.318 కోట్లతో శివారు గ్రామాలకు తాగునీటి సదుపాయం.

నా విజయావకాశాలు

జగనన్నను సింగిల్‌గా ఎదుర్కొనలేకనే మూడు పార్టీలు కలిసి వచ్చాయి.. 2014లోని అరకు నియోజకవర్గానికి టీడీపీ చేసింది ఏమి లేకనే... ధైర్యంగా ఓట్లు అడిగే పరిస్థితి లేదు.. అందుకే బీజేపీకి అరకు సీటును కేటాయించారు.. గిరిజన ప్రాంతంలోని ఫ్యాను ప్రభంజనానికి కూటమి ఓటమి ఖాయంగా స్పష్టంగా కన్పిస్తుంది.. 2014, 2019 ఎన్నికల్లో భారీ మెజార్టీతో వైఎస్సార్‌సీపీ గెలిచింది..ఈ సారి హ్యాట్రిక్ ఖాయం.

భవిష్యత్ లక్ష్యాలు

నిరంతరం ప్రజలతో మమేకమై ఉన్నాను. గిరిజను అభ్యున్నతి, సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి ఇదొక గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. హుకుంపేట జెడ్పీటీసీగా జెడ్పీ నిధులతో మండలం అభివృద్ధికి కృషి చేశాను. ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తాను. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు చేరేలా చూస్తాను. ప్రధానంగా అరకులోయను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తాను. గ్రామాలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు మెరుగైన వైద్యం, గిరిజనులకు నివాస గృహాలపై దృష్టి సారించి, గిరిజనులు అభివృద్ధికి పాటుపడతా. నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తా.

గిరిజనుల అభ్యున్నతే లక్ష్యం

- జగన్ పాలన గిరిజనుల పాలిట వరం
- ఆదివాసీలకు సేవ చేయడమే నా ఆకాంక్ష
- పాడేరు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు



సాక్షి ఇంటర్వ్యూ

పాడేరు: గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో కటిక పేదరికంతో మగ్గుతున్న ఆదివాసీలకు ఈ ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎంతో మేలు చేసింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పింఛన్లు, ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాల పంపిణీ, రోడ్లు, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో పాడేరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమ పథకాలు తనను తప్పక గెలిపిస్తాయని వైఎస్సార్‌సీపీ పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు ధీమా వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

సాక్షి : మీ రాజకీయ ప్రస్థానం

విశ్వేశ్వరరాజు : జి.మాడుగుల మండలం కిల్లంకోట గ్రామం. దశాబ్దాల తరబడి మా ప్రాంతానికి కనీస మౌలిక సౌకర్యాలు లేక గిరిజనులు ఎదుర్కొన్న సమస్యలను చూశా . న్యాయ పోరాటాల కోసం వివిధ కేసుల్లో పట్టుబడిన గిరిజనులు కోర్టుల్లో వాదించుకునేందుకు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం కళ్లారా చూశాను. న్యాయ విద్యను అభ్యసించి, వారికి చేదోడుగా ఉండాలని నిర్ణయించుకొని, ఎల్‌ఎల్‌బీ పూర్తి చేసి పాడేరులో ప్రాక్టీస్ మొదలుపెట్టా. ఉచితంగా న్యాయ సేవలు అందించాను. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమన్వయకర్తగా నియమించారు. నాటి నుంచి నేటి వరకు గిరిజనుల పక్షాన నిలిచి.. జగనన్న ఆశీస్సులతో ముందుకు సాగుతున్నాను. గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తాను.

వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పనులు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో రూ.500కోట్లతో 35 ఎకరాల్లో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలోని శివారు గ్రామాలకు మిషన్ కనెక్ట్ పాడేరు ద్వారా మట్టి, మెటల్ రోడ్ల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టింది. చింతపల్లిలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణంతోను సీఎం జగనన్న గిరిజనులకు ఎంతో మేలు చేశారు. కోట్లాది రూపాయలతో ఇంటింటికీ తాగునీటి సదుపాయం. గిరిజనులకు ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ జరిగింది.

నా విజయావకాశాలు

ఈ ఐదేళ్ల పాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గిరిజనాభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పనిచేసింది. సంక్షేమ పథకాలతో గిరిజనులు ఆర్థికాభివృద్ధి సాధించారు. బాక్సైట్ 97 జీవోను రద్దు చేసి సీఎం జగనన్న గిరిజనుల పక్షాన నిలిచారు. నాకు ప్రత్యర్థిగా పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థి గిడ్డి ఈశ్వరి 2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున ఎన్నికై ఆ తర్వాత టీడీపీ ప్రలోభాలకు లొంగి కోట్లాది రూపాయాల కోసం ఆశ పడి ఫిరాయించారు. దీంతో ఆమెను గిరిజనులు నమ్మే పరిస్థితిలో లేరు. గిరిజనులతో పాటు పార్టీ శ్రేణులంతా ఏకమై తనను ఎమ్మెల్యేగా గెలిపించి జగనన్నకు గిఫ్ట్‌గా ఇవ్వాలని ఆశిస్తున్నారు. ఫ్యాన్ ప్రభంజనానికి కూటమి ఓటమి ఖాయంగా స్పష్టంగా కన్పిస్తుంది.

భవిష్యత్ లక్ష్యాలు

నిరంతరం ప్రజలతో మమేకమై ఉన్నాను. గిరిజను అభ్యున్నతి, సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి ఇదొక గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. రోడ్లు అభివృద్ధి చేసి డోలిమోత లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతాను. గిరిజనుల హక్కులు, చట్టాలు పరిరక్షణకు కృషి చేస్తాను. గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషిచేస్తాను. చెక్‌డ్యాంల నిర్మాణంతో సాగునీటిని అందుబాటులోకి తెచ్చి వ్యవసాయాభివృద్ధికి పాటుపడతాను. సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చేస్తా.

సీపీఎం నేతల ప్రచారం

అనంతగిరి: మండలంలోని సీపీఎం నేత, జెడ్పీటీసీ గంగరాజు ఎన్నికల ప్రచారం చేశారు

తప్పుడు వ్యాఖ్యలు తగవు

అరకులోయ రూరల్: ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ రాజ్యసభ సభ్యుడు నరసింహారావు తమ పార్టీపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేంద్ర అన్నారు. కేంద్రం గిరిజన చట్టాలను కాల రాస్తోందన్నారు. గిరిజనుల సమస్యలపై పోరాటం చేసే సీపీఎంపై చేసిన నిందలపై నరసింహారావు క్షమాపణ చెప్పాలన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రచార హోరు



మాకవరంలో ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



తెరలమామిడిలో ప్రచారం చేస్తున్న నాయకులు

ముంచంగిపుట్టు: ప్రజా సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమవుతుందని జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండలంలోని మాకవరం,దొడిపుట్టు పంచాయతీల్లోని పలు గ్రామాల్లో శుక్రవారం జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, నేతలు ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యాలింగంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ భాగ్యవతి, మండల పార్టీ అధ్యక్షుడు పద్మారావు, జీసీఎస్ ప్రతినిధులు జగబంధు, కొండలరావు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, ఉప సర్పంచ్ మత్స్యకొండబాబు, కన్వీనర్లు బాలరాజు, విజయ్‌కుమార్, సూరినాయుడు తదితరులు పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాని, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను గెలిపించాలని కోరారు

జి.మాడుగుల/కొయ్యూరు/చింతపల్లి రూరల్: పాడేరు నియోజకవర్గంలోని జి.మాడుగుల, కొయ్యూరు, చింతపల్లి మండలాల్లో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేశారు. ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ మేనిఫెస్టోపై అవగాహన కల్పించారు. ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. గిరిజనుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జి.మాడుగులలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మండల సోషల్ మీడియా అసెంబ్లీ కో–కన్వీనర్ లక్ష్మణ్, బాలయ్యపడాల్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. చింతపల్లి మండలంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో జేఏసీ కన్వీనర్ గణబాబు, వైస్ సర్పంచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కొయ్యూరు మండలంలోని బూదరాళ్ల పంచాయతీలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కృప పాల్గొన్నారు.

రంపచోడవరం/చింతూరు/రాజవొమ్మంగి/వై.రామవరం/ఎటపాక/గంగవరం/కూనవరం/అడ్డతీగల/మారేడుమిల్లి/మోతుగూడెం: రంపచోడవరం నియోజకవర్గంలోని రంపచోడవరం, చింతూరు, రాజవొమ్మంగి, వై.రామవరం, ఎటపాక, గంగవరం, కూనవరం, అడ్డతీగల, మారేడుమిల్లి, మోతుగూడెం మండలాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు మేనిఫెస్టోను వివరించారు. ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని వర్గాలకు పార్టీలకతీతంగా, పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందించిందన్నారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి, అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణిని గెలిపించాలని గ్రామస్తులను కోరారు. రంపచోడవరంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ శ్రీదేవి, సర్పంచ్ స్వామిదొర, ఎంపీటీసీ సాయిబాబుదొర, వార్డు మెంబర్లు కాంతం, వైస్ సర్పంచ్ సుమ, శేఖర్, ఎంపీటీసీలు వెంకటేశ్వర్లుదొర, జగ్గారావుదొర, భాషా, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. చింతూరులో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ అమల, సర్పంచ్ కన్నారావు, సత్యకుమారి, మైనార్టీ సెల్ కన్వీనర్ జిక్రియా, యూత్ కన్వీనర్ రాజు, సవలం దారయ్య, మురళి, ఖాదర్‌షరీఫ్, రాంప్రసాద్, నానాజీ పాల్గొన్నారు. రాజవొమ్మంగిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేష్‌రాజు ఎంపీపీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ చంద్రరాణి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు. వై.రామవరంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో త్రిమూర్తులు, నారాయణరావు, వీరబాబు, శంకర్, చిన్నయ్య, యోగేంద్రం, విజై, రవికుమారి, కళావతి తదితరులు పాల్గొన్నారు. ఎటపాకలో జరిగిన ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ సభ్యురాలు సుస్మిత, ఎంపీపీ కామేశ్వరి, కన్వీనర్లు ప్రశాంత్, వాసు, ఎంపీటీసీలు కమల, వెంకట్రామిరెడ్డి, అంజలి, సర్పంచ్‌లు దుర్గాలక్ష్మి, సీతాలక్ష్మి, ఆదినారాయణ, నాగమణి, బేబి, జిల్లా కార్యదర్శులు రేవతి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. గంగవరంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు రామలక్ష్మి, తమ్మన్నదొర, వెంకటేశ్వర్లుదొర, అక్కమ్మ, మల్లిఖార్జున దొర, వైస్ ఎంపీపీ–2 గంగాదేవి, నాయకులు బాబి, పావని, వెంకటేశ్వరరావు దొర తదితరులు పాల్గొన్నారు. కూనవరంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ రంగమ్మ, జెడ్పీటీసీ విజయ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి మరియాదాస్, కన్వీనర్ కోటేశ్వరరావు, మేరుకులం, ఆరెకటిక రాష్ట్ర డైరెక్టర్లు గంగాధర్‌రావు, వెంకట్రామారావు, మాజీ వైఎస్ ఎంపీపీ బాబు, వ్యవసాయ మండల కమిటీ చైర్మన్ పూర్ణానందం. సొసైటీ అధ్యక్షుడు కొండలరావు, భరతమూర్తి, మోహన్‌రావు, సునీత, వీర్రాజు, హరనాథ్, సత్తిపండు, సత్యనారాయణ, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. అడ్డతీగలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సత్యనారాయణ, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు. మారేడుమిల్లిలో జరిగిన ఎన్నికల ప్రచారంల జెడ్పీటీసీ గొర్లె బాలాజీ బాబు, కన్వీనర్లు సత్యనారయణ రెడ్డి, అనిల్ ప్రసాద్, కో–ఆప్షన్ సభ్యుడు ధర్మరాజు, కార్యదర్శి గంగరాజు, ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్, డాక్టర్ హరికృష్ణ, అనిదీప్ కుమార్, సురేష్, రామారెడ్డి, సుబ్బారెడ్డి, సునీల్, కిషోర్ తదితరుల పాల్గొన్నారు. మోతుగూడెంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ సీత, నాయకులు రమాదేవి, శివరామకృష్ణ, పార్వతి, త్రిమూర్తులు, రాజా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కొయ్యూరులో ప్రచారం చేస్తున్న నాయకులు



కొమ్మంగిలో ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న నాయకులు



చింతూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ సవలం అమల, సర్పంచ్ కన్నారావు, నాయకులు



రాజవొమ్మంగిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



మడుగుకోటలో ప్రచారం చేస్తున్న నాయకులు



లక్ష్మీపురంలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు



గంగవరంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు



కూనవరంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు,పార్టీశ్రేణులు



వీరవరంలో ప్రచారం చేస్తున్న నాయకులు



బర్రిమామిడిలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు



తాళ్లపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు



చేలకవీధిలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు



పోర్‌బైలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు

ప్రగతి వెలుగులు

రంపచోడవరం నియోజకవర్గం.. 11 మండలాలు.. ఎటు చూసినా దట్టమైన అభయారణ్యం.. కనీస మౌలిక వసతులు లేక గిరిజనులు ఎన్నో ఇబ్బందులు. ప్రస్తుత పరిస్థితి ఇందుకు భిన్నం.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. సుమారు రూ.1500 కోట్లకు పైగా సంక్షేమానికి ప్రభుత్వం వెచ్చించడంతో గిరిజనుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయి. మరో రూ. 1500 కోట్లకు పైగా నిధులు అభివృద్ధికి కేటాయించడంతో పూర్తిస్థాయిలో వసతులు అందుబాటులోకి వచ్చాయి. రంపచోడవరంలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయం నిర్మించి ఆధ్యాత్మికంగాను అభివృద్ధి చేసింది. జలవిద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడంతో పొల్లూరు జల విద్యుత్ కేంద్రం రాష్ట్రానికి తలమానికంగా నిలవనుంది. ఇక్కడ 5,6 యూనిట్ల నిర్మాణం రూ.530 కోట్లతో జరుగుతోంది. పూర్తయితే మరింత వెలుగులు పంచనుంది.



అగ్రి ల్యాబ్‌లో పరీక్షలు చేస్తున్న ఉద్యోగులు


పొల్లూరు జలవిద్యుత్ కేంద్రం

రంపచోడవరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రంపచోడవరం నియోజకవర్గం ఎన్నడూలేని విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. అర్హులందరికీ సంక్షేమ పథకాలతోపాటు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించింది. మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం, సమాచార వ్యవస్థ, విద్య, వైద్య వసతులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చింది.

18,331 మందికి 46,820 ఎకరాలు

- 18,331 మందికి 46,820 ఎకరాల పోడు భూములకు పట్టాలు మంజూరు చేసింది.
- 140 సచివాలయ భవనాల పూర్తి
- డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 140 గ్రామ సచివాలయాల భవన నిర్మాణం పూర్తి.

ఇంటింటికీ కుళాయిలు

జలజీవన్‌మిషన్ పథకంలో మొదటి విడతలో వంద గ్రామాల్లో తాగునీటి కుళాయిలు ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 67.79 కోట్లు వెచ్చించింది. వీటిలో 199 చోట్ల పనులు పూర్తయ్యాయి.

15 రోడ్ల నిర్మాణానికి తొలగిన అడ్డంకులు

15 రోడ్లకు అటవీ అభ్యంతరాలు తొలిగాయి. మారేడుమిల్లి మండలంలోని మత్రివాడ- బుగ్గిలోవ, భీమవరం-అర్జునలోవ, వేటుకూరు-దేవుడులంక, దొరవారివీధి-మట్లగొమ్మి, అడ్డతీగల మండలంలో దుశ్చర్తి-డి.పోలవర్పుడు, బడదాం-ఉయ్యలమడుగు, ఉయ్యలమడుగు-గొర్రిగొమ్మి, బడదాం, మట్లపాడు, జడేరు జంక్షన్- పనుకురాతిపాలెం, రాజవొ మ్మంగి మండలంలో దోనెలపాలెం-గొబ్బిలమడుగు, రాజవొమ్మంగి-బూరుగుపల్లి రోడ్లకు చిక్కులు తొలగాయి.

ఆధునిక వైద్యం చేరువ

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రంపచోడవరం ఏరియా ఆస్పత్రి స్థాయి పెంపు కేవలం ప్రకటనకు పరిమితమైంది. అప్పటిలో ఎటువంటి వసతులు కల్పించలేదు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఏరియా ఆస్పత్రిలో వంద పడకల వసతితో పాటు రూ. 12.60 కోట్లతో మాతాశిశు సంరక్షణ భవనం నిర్మించారు. రంపచోడవరంలో రూ. 49.26 కోట్లతో చేపట్టిన మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న ప్రత్యేక వైద్య నిపుణుల పోస్టులు భర్తీ చేశారు.

- ప్రతీ రోజు 400 మంది రోగులు వైద్య సేవలు పొందుతున్నారు. 150 మంది వరకు ఇన్‌పేషెంట్లకు వైద్యం అందిస్తున్నారు. ఆస్పత్రిలో 16 మంది వైద్యులు ఉండగా ఆరుగురు ప్రత్యేక వైద్య నిపుణులు ఉన్నారు.
- ఏడాది కాలంలో 500 మేజర్ సర్జరీలు చేశారు. ఏజెన్సీలో వైద్య సేవలు బలోపేతం చేసేందుకు రూ. 21.09కోట్ల వ్యయంతో 13 కొత్త పీహెచ్‌సీ భవనాలు నిర్మించారు.పీహెచ్‌సీల్లో వైద్య పోస్టులు భర్తీ చేశారు.
- నాడు-నేడులో భాగంగా రూ. 5.16 కోట్ల వ్యయంతో పీహెచ్‌సీల భవనాలకు మరమ్మతులు చేయించారు. రంపచోడవరంలో బర్త్ వెయిటింగ్ హాలు నిర్మించారు.
- అంగన్‌వాడీ మెనులో మార్పులు చేసి పౌష్టికాహారం అందించడం ద్వారా మతాశిశు మరణాలను అరికట్టారు.
- ఆరోగ్యశ్రీ చికిత్స పొందిన వారికి వైఎస్సార్ ఆరోగ్య ఆసరా 6735 మందికి రూ. 5.31 కోట్లు జీవన భృతి అందజేశారు.


రంపచోడవరం ఏరియా ఆస్పత్రి

సాగునీటి పరంగా..

గోదావరి డెల్టాకు విద్యుత్ ఉత్పత్తి అనంతరం 8 నుంచి 10 టీఎంసీల నీటిని ఏటా రబీలో ప్రభుత్వం అందిస్తోంది. దీనివల్ల సుమారు 8.96 లక్షల ఎకరాలకు బెట్ట పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో ఉపయోగపడతుంది.

అన్నదాతకు అండగా..

రంపచోడవరంలో ఏర్పాటుచేసిన రూ.67 లక్షలతో ఏర్పాటుచేసిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. దీనిని రూ.67 లక్షలతో నిర్మించింది.

పూర్తిస్థాయిలో రోడ్లు


గంగవరం -కొత్తపల్లి రోడ్డు

రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో 2019 నుంచి 2024 వరకు 192.89 కిలోమీటర్లు మేర 12 రోడ్లను రూ. 172.16 కోట్ల వ్యయంతో చేపట్టింది. మారేడుమిల్లి-గుర్తేడు రోడ్డు నిర్మాణంతో సుమారు వంద గిరిజన గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడింది. పందిరి మామిడి- చవిటిదిబ్బలు, గంగవరం- కొత్తపల్లి, గోకవరం పోతవరం రోడ్ల నిర్మాణం పూర్తయింది. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 100 కోట్ల వ్యయంతో 205.55 కిలోమీటర్ల మేర 55 రోడ్లకు సంబంధించి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మారేడుమిల్లి-ఆకుమామిడికోట మధ్య ఏళ్ల తరబడి నిలిచిపోయిన బ్రిడ్జి కొద్దిరోజుల్లో అందుబాటులోకి రానుంది. దీనివల్ల వంద గ్రామాల గిరిజనులకు ఉపయోగపడుతుంది. డివిజన్ కేంద్రమైన రంపచోడవరంలో రూ.2 కోట్లతో మెయిన్‌రోడ్డును ఆధునీకీకరించారు.

ఆధ్యాత్మికంగా..

ఆధ్యాత్మికంగాను ప్రభు త్వం అభివృద్ధి చేసింది. ఐ.పోలవరం సమీపంలోని పులిమెట్టపై సుమారు రూ.7.50 కోట్లతో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయం నిర్మించింది. టీటీడీ శ్రీవాణి ప్రాజెక్ట్‌లో భాగంగా గిరిజన గ్రామాల్లో 82 ఆలయాలను నిర్మిస్తోంది. ఒకొక్క దానికి రూ.10 లక్షలు వెచ్చించడంతో నిర్మాణ దశలో ఉన్నాయి.


రూ.39 కోట్లతో నిర్మించిన సబ్‌స్టేషన్

నిరంతరం విద్యుత్ సరఫరా

రాష్ట్రం విడిపోయిన తరువాత తెలంగాణకు చెందిన 4 మండలాలు జిల్లాలో కలిశాయి. అయితే వాటికి తెలంగాణలోని సీతారామపట్నం నుంచి ఎటపాకలోని సబ్‌స్టేషన్‌కు సరఫరా జరిగేది. దీనివల్ల తరచూ అంతరాయం ఏర్పడేది. ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో రూ. 39 కోట్లతో చింతూరులో విద్యు త్ సబ్‌స్టేషన్ నిర్మించింది. నాలుగు మండలాలకు నిరంతరం విద్యుత్ సరఫరా అవుతోంది.

చింతూరులో డయాలసిస్ సెంటర్



విలీన మండలాల్లో కాళ్లవాపు వ్యాధితో గిరిజనులు ప్రాణాలు కోల్పోయారు. సమస్యను తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చింతూరు ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్‌ను రూ.40 లక్షలతో ఏర్పాటు చేశారు. గతంలో డయాలసిస్ కోసం కిడ్నీ రోగులు కాకినాడ జీజీహెచ్‌కు వెళ్లాల్సి వచ్చేది. డయాలసిస్ సెంటర్ ఏర్పాటుతో విలీన మండలాల్లోని కిడ్నీ వ్యాధిగ్రస్తులంతా చింతూరులో ఏర్పాటుచేసిన డయాలసిస్ సెంటర్‌లో వైద్య సేవలు పొందుతున్నారు.

చింతూరులో డయాలసిస్ సెంటర్

పెరగనున్న 'పొల్లూరు' ఉత్పత్తి సామర్థ్యం

సీలేరు విద్యుత్ కాంప్లెక్సు పరిధిలోని జలవిద్యుత్ కేంద్రాల నిర్వహణ, విస్తరణ పనులపై గత టీడీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించింది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సూచనల మేరకు పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో కొత్త యూనిట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో నాలుగు యూనిట్ల ద్వారా 460 మెగా వాట్లు విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. అదనంగా విద్యుత్ ఉత్పత్తి కోసం రూ. 530 కోట్ల వ్యయంతో ఐదు, ఆరు యూనిట్లు నిర్మాణం చేపట్టారు. ఇవి పూర్తయితే అత్యధిక ఉత్పత్తి సామర్థ్యం గల ప్రాజెక్టుగా రాష్ట్రంలో పొల్లూరు జలవిద్యుత్ కేంద్రానికి ప్రత్యేక గుర్తింపు లభించనుంది.

కార్పొరేట్‌ను తలపించేలా..

నాడు-నేడు పథకంలో భాగంగా రంపచోడవరం డివిజన్‌లో ఫేజ్ వన్ 133 పాఠశాలల్లో రూ. 32.42 కోట్లతో పనులు చేపట్టి పూర్తి చేశారు. అలాగే ఫేజ్ 2లో 174 పాఠశాలల్లో రూ. 43.47కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించారు. విలీన మండలాల్లో ఫేజ్-వన్‌లో 78 పాఠశాలల్లో రూ. 16.67కోట్ల వ్యయంతో అభివృద్ధి చేశారు. ఫేజ్-2లో 106 పాఠశాలల్లో రూ. 28.91 కోట్ల వ్యయంతో పనులు జరుగుతున్నాయి. గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, జెడ్పీ ఉన్నత పాఠశాలలు, ఎంపీపీ పాఠశాల్లో మౌలిక వసతులు కల్పించారు. చింతూరులో రూ.కోటి వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం చేపట్టారు. జగనన్న విద్యాదీవెనలో 907 పాఠశాలల్లో 52,681 మందికి రూ.12.74 కోట్ల మేర లబ్ధి చేకూరింది.

ఎన్నడూ లేనంతగా అభివృద్ధి



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ఆయనను మరోసారి ముఖ్యమంత్రిగా గిరిజనులు కోరుకుంటున్నారు. అభివృద్ధి, సంక్షేమానికి రూ. 3వేల కోట్లకు పైగా నిధులు వెచ్చించారు. గిరిజనులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు రంపచోడవరంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం చేపట్టారు. రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చారు. కొండపోడు భూములకు పట్టాలు మంజూరు చేసి, రైతు భరోసా అమలు చేసిన ఘనత జగనన్నకు దక్కుతుంది. మారేడుమిల్లి-గుర్తేడు రోడ్డు, చవిటిదిబ్బలు రోడ్డు, గంగవరం- కొత్తపల్లి రోడ్డు, కొండకాలువలపై వంతెనల నిర్మాణం చేపట్టాం. వర్షాకాలంలో కాలువలు పొంగితే బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయేవి. బ్రిడ్జిల నిర్మాణంతో ఆ సమస్య తప్పింది. స్కిల్ డవలప్‌మెంట్ ఆధ్వర్యంలో 9 మెగా జాబ్‌మేళాలు, 13 మినీ జాబ్ మేళాలు నిర్వహించాం. 1600 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందారు. స్కిల్ హబ్ ద్వారా 150 మందికి శిక్షణ, అనంతరం ఉద్యోగాలు కల్పించాం. మలేరియాను పూర్తిగా నివారించాం.

– **నాగులపల్లి ధనలక్ష్మి** (ఎమ్మెల్యే)
రంపచోడవరం అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి

నా కొడుక్కి ఆపరేషన్ జరిగింది



నా కొడుక్కి గుండె ఆపరేషన్ జరిగింది. ఇంతకంటే ఏం కావాలి. నాలుగేళ్ల నా కొడుకు కోసం అనేక ఆస్పత్రులు తిరిగాను. ఆరోగ్యశ్రీ వర్తించింది. ఉచితంగా గుండె ఆపరేషన్ చేశారు. పిల్లలతో ఆడుకుంటున్నాడు. చాలా సంతోషంగా ఉంది. మాలాంటి పేదల కోసం జగనన్న మళ్లీ సీఎం కావాలి.

– **చంటబ్బాయి**, బీరంపల్లి, రంపచోడవరం మండలం

ఇంటికి తెచ్చి డబ్బులు ఇస్తున్నారు



పింఛను డబ్బులు కోసం వెళ్లి అక్కడే కూర్చుని, డబ్బులు ఇవ్వకపోతే ఊసురు మంటు ఇంటికి వచ్చే రోజులు పోయాయి. ప్రతీ నెల ఒకటో తేదీనే ఇంటికి వచ్చి వాలంటీరు డబ్బులు ఇస్తున్నాడు. చాలా సంతోషంగా ఉంది. మాలాంటి ముసలివాళ్లకు కష్టాలు తప్పాయి.

– **హనుమంతు గంగమ్మ**, రాజవొమ్మంగి

'రూపు'దిద్దుకున్న అభిమానం



వైస్ ఎంపీపీ చినబాబు ఇంటిపై ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే ధర్మశ్రీ బొమ్మలు

- మహానేత వైఎస్, సీఎం జగన్, ఎమ్మెల్యే ధర్మశ్రీ చిత్రాలతో ఇంటి అలంకరణ
- నేతలపై మక్కువను వినూత్నంగా వెల్లడిస్తున్న వైస్ ఎంపీపీ చినబాబు

బుచ్చెయ్యపేట: ఆయన టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వచ్చారు.. ఏదో రాజకీయ కారణాలతో కాకుండా మనసు నిండా అభిమానంతో వచ్చారు.. అక్కడ ఆత్మగౌరవం చంపుకొని పనిచేసేవారమని, వైఎస్సార్‌సీపీలో తనకు, తనలాంటి వారికి ఎంతో విలువ ఇస్తున్నారని చెబుతారాయన. అందుకే తన ఇంటిపై అభిమాన నేతల బొమ్మలు గీయించుకున్నారు. ఆయన పేరు గొంప చినబాబు. బుచ్చెయ్యపేట మండలం దిబ్బిడి గ్రామం. ప్రస్తుతం మండల వైస్ ఎంపీపీ. ఆయన 2018 వరకు టీడీపీలో క్రియాశీలక నేతగా పని చేశారు. టీడీపీకి కంచుకోటగా ఉండే ఈ గ్రామంలో చినబాబు ప్రజా సమస్యలపై తక్షణం స్పందించేవారు. టీడీపీలో జరుగుతున్న అవినీతి నచ్చక ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వ లక్షణాలకు ఆకర్షితుడై 2018 డిసెంబర్ 21వ తేదీన టీడీపీని వీడి తన అనుచరులు, కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీకి 400 ఓట్ల వరకు మెజారిటీ వచ్చే ఈ గ్రామంలో 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి 119 ఓట్ల ఆధిక్యత వచ్చేలా చినబాబు కృషి చేశారు. తర్వాత జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధించి వైస్ ఎంపీపీ పదవి చేపట్టారు. జగనన్న పాలనా విధానం నచ్చి తన ఇంటి చుట్టూ దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఫొటోలను పెయింట్ వేయించి తన అభిమానాన్ని చాటుకున్నారు.

'విశాఖ రాజధాని'కే ఓటు

రచ్చబండ

- క్యాపిటల్‌కు అవసరమైన అన్ని హంగులూ ఉన్నాయి
- ఇన్ని పుష్కల వనరులు రాష్ట్రంలో మరెక్కడా లేవు
- ప్రఖ్యాత రాజధానులు తీర ప్రాంత చెంతనున్నవే..
- అమరావతి అభివృద్ధి చెందాలంటే మరో 30 ఏళ్లు
- జగన్ మళ్లీ సీఎం అయితేనే వైజాగ్ రాజధాని అవుతుంది
- ఉత్తరాంధ్రలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి


విశాఖ శివాజీ పార్కులో రాజధానిపై తమ మనోగతాన్ని, చర్చించుకుంటున్న నగర వాసులు

సాక్షి, విశాఖపట్నం: 'మన విశాఖపట్నానికి ఏం తక్కువ? ప్రకృతి రమణీయతలోనా? సహజ సౌందర్యంలోనా? పర్యాటక, పారిశ్రామిక రంగాల్లోనా? ఆర్థిక వనరుల్లోనా? కనెక్టివిటీలోనా? అందరినీ అక్కున చేర్చుకోవడం లోనా? ఇలా చెప్పుకుంటూ పోతే ఎందులోనూ తీసిపోదు మన వైజాగ్! అలాంటి సకల హంగులూ ఉన్న విశాఖ మహా నగరాన్ని కాదని.. ఏ వనరులు, సదుపాయాలూ లేని అమరావతిని రాజధాని చేస్తారా? వైజాగ్ వాసులుగా మనందరం ఇక్కడ రాజధానికే ఓటేయ్యాలి. జగన్ సీఎం అయితేనే విశాఖ రాజధాని అవుతుంది. విశాఖ సహా ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాంత వాసులకు మేలు జరుగుతుంది.. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఇప్పుడు కాకపోతే మరెప్పుడూ విశాఖ రాజధాని అయ్యే అవకాశం రాదు. చంద్రబాబు ఈ నగర వనరులను దోచుకోవడమే తప్ప ఎప్పటికీ రాజధానిని కానీయరు'అంటూ విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, రిటైర్డు అధికారులు, వ్యాపారులు అభిప్రాయపడ్డారు. నగరంలోని శివాజీ పార్కులో సాయంత్రం వేళ సేద తీరడానికి వచ్చిన వీరు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తమ మనసులోని భావాలను ఒకరికొకరు పంచుకున్నారు. ఈ పార్కులోని ఫౌంటైన్ వద్ద ఉన్న అరుగుల్లాంటి రచ్చబండపై కూర్చుని మాట్లాడుకుంటున్న వీరిని 'సాక్షి'పలకరించినప్పుడు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అవి వారి మాటల్లోనే..

ఆ లక్ష కోట్లతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయొచ్చు..



ఏ వనరులు, మౌలిక సదుపాయలు లేని ఒక నగర నిర్మాణానికి కనీసం 30-40 ఏళ్లు పడుతుంది. ఇప్పుడు అమరావతి పరిస్థితి అదే. విశాఖ ఎంతో అందమైన, అన్ని వనరులు ఉన్న నగరం. భారీ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, పోర్టులు, ఎయిర్‌పోర్టు, తూర్పు నావికాదళ ప్రధాన కేంద్రం, ప్రభుత్వ రంగ సంస్థలు వంటివెన్నో ఉన్నాయి. కొత్తగా భోగాపురంలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వస్తోంది. ఇన్ని వనరులున్న విశాఖను వదిలేసి, రెండు పంటలు పండే భూములను నాశనం చేసి, ఏమీ లేని అమరావతిలో రూ.లక్ష కోట్లు వెచ్చించి రాజధానిని నిర్మించడమంటే అనాలోచిత నిర్ణయమే. లోటు బడ్జెట్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను ఆ రూ.లక్ష కోట్లతో ఎంతో అభివృద్ధి చేయొచ్చు.

– **రాచకొండ దశరథరామయ్య**, రిటైర్డ్ చీఫ్ మేనేజర్, ఎస్‌బీఐ

విశాఖను రాజధానిగా కోరుకుంటున్నాం..



విశాఖ రాజధాని కావాలని ఉత్తరాంధ్ర వాసులంతా కోరుకుంటున్నాం. హైదరాబాద్‌లోనే పెట్టుబడులన్నీ పెట్టడం, బాగా అభివృద్ధి చెందాక రాష్ట్రాన్ని విడగొట్టడం, మళ్లీ అదే తరహాలో అమరావతిని రాజధానిగా చేయాలనుకోవడం వంటి పరిణామాలతో విశాఖ రాజధానికి సీఎం జగన్ నడుం కట్టారు. రాష్ట్రంలో రాజధానికి అవసరమైన అన్ని వనరులూ ఒక్క వైజాగ్‌లోనే ఉన్నాయి. ఆదాయమూ బాగా వస్తుంది. విశాఖ క్యాపిటల్ అయితే దక్షిణాది నుంచి ఉత్తరాదికి కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. ముమ్ముందు హైదరాబాద్, ముంబై, చెన్నై, కోల్‌కతా నగరాలతో సమానంగా పోటీ పడుతుంది.

– **వీరేంద్ర**, విశాఖపట్నం

ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి..



ఈ ఐదేళ్లలో విశాఖపట్నం ఎంతో అభివృద్ధి చెందింది. పార్కులు, బీచ్‌లు, రోడ్లు ఎంతో అభివృద్ధి చేశారు. కొత్తగా పరిశ్రమలు, ఐటీ ఇండస్ట్రీస్ విశాఖకు వస్తున్నాయి. ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు అదానీ, అంబానీ వంటి ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ముందుకొస్తున్నారంటే విశాఖలో అన్ని వనరులూ ఉన్నట్టే కదా? పరిపాలనా రాజధాని అయితే వైజాగ్ మరింత అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు వైజాగ్ రాజధానికి వ్యతిరేకం. ఆయనొస్తే విశాఖకు అన్యాయం జరుగుతుంది. విశాఖను రాజధానిగా ప్రకటించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ సీఎంగా ఎన్నుకుంటేనే క్యాపిటల్ అవుతుంది.

– **రవికుమార్‌రెడ్డి**, వ్యాపారి

రాజధానికి తీర ప్రాంత నగరాలే అనుకూలం..



ప్రపంచంలోను, దేశంలోనూ ప్రముఖ రాజధానులు తీరప్రాంత నగరాల్లోనే ఉన్నాయి. వాషింగ్టన్ పొటమెక్ నదీ తీరాన, లక్నో గోమతీ తీరాన, ముంబై అరేబియా, చెన్నై బంగాళాఖాతం తీరాల్లోనూ రాజధానులుగా ఏర్పడ్డాయి. ఇవన్నీ ఎంతో వేగంగా అభివృద్ధి చెందాయి. విశాఖ కూడా సాగరతీరంలో ఉంది. ఇతర రాజధానులకు లేనన్ని వనరులు ఈ నగరానికే ఉండడం గొప్ప వరం.రాజధానికి కావలసిన అన్ని వనరులు, మౌలిక సదుపాయాలున్న విశాఖను కాదని, ఏమీ లేని అమరావతిలో రూ.లక్షల కోట్లు వెచ్చించి రాజధానిని చేయాలనుకోవడం స్వార్థం కాక మరేమిటి?

– **సి.వెంకట్రావ్**, రిటైర్డ్ ప్రొఫెసర్, రాజనీతి శాస్త్రం

విశాఖనే క్యాపిటల్ చేయాలి



ఏపీకి రాజధాని కావడానికి అవసరమైన అన్ని వనరులు, హంగులూ వైజాగ్‌కున్నాయి. ఇక్కడ భారీ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలేర్పాటయ్యాయి. ఫార్మా ఇండస్ట్రీస్, అపారెల్ పార్కులూ ఉన్నాయి. ఇండస్ట్రియల్ హబ్‌లూ అభివృద్ధి చెందుతున్నాయి. పరిశ్రమల ఏర్పాటుకు ఈ ప్రభుత్వం భూములు, రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తోంది. ఇంకా సీపోర్టు, ఎయిర్‌పోర్టు, రోడ్డు, రైలు కనెక్టివిటీ ఉంది. ఏయూ, ఐఐఎం, ఐఐపీఈ వంటి ప్రఖ్యాత విద్యా సంస్థలు, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలున్నాయి. పర్యాటకం గానూ తిరుగులేని సిటీ. జీఐఎస్ సమ్మిట్‌లో విశాఖలోనే రూ.వేల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి అంబానీ, అదానీలు ముందుకొచ్చారు. సిటీ ఆఫ్ ప్రాస్పెరిటీ నగరంగా ప్రపంచంలోనే శరవేగంగా వృద్ధి చెందుతున్న విశాఖే క్యాపిటల్ కావాలి. అందుకు పాటు పడుతున్న జగన్‌కే మనం ఓటేయాలి.

– **చీకట్ల సూర్యనారాయణ**, రిటైర్డ్ ప్రొఫెసర్, కామర్స్ అండ్ మేనేజిమెంట్